6:16 PM | 3.2KB/s 45%
Gundelo Vana_...

చుక్కలు రాని ఆకాశం

"చార్... చార్... బాగ్గవి చిచిల్లకు పోతదట చార్..." నేను గదిలోకి అడుగు పెట్టగానే ఎదురొచ్చి చెప్పింది పావని.

నేను చలిజ్వరం వచ్చినట్టు వణికిపోయాను. ఏం మాట్లాడాలో తెలియలేదు. నీరసంగా కుర్చీలో కూర్చుంటూ రిజిష్టర్ తెరిచాను. నేను మౌనంగా ఉండడంతో వినిపించ లేదనుకుని నా దగ్గరగా వచ్చి అదే మాటను మళ్లీ చెప్పింది పావని.

నేను తలూపి కూర్చోమన్నాను. తనకు సమాధానం చెప్పనందుకు నిరుత్సాహంగా నా ఎదురుగా కూర్చుంది పావని.

నేను హాజరు తీసుకున్నాను. ఆరుగురు పిల్లలకు ఇద్దరే వచ్చారు.

భార్గవి పేరు పిలవగానే ఆతృతగా లేచి "చిచిల్లకు పోతదట చార్... రాదట" మళ్లీ చెప్పింది పావని.

రిజిష్టర్ మూసివేస్తూ "ఎందుకట..." అన్నాను.

Scanned By Scanner Go

6:16 PM | 0.1KB/s 45%

పావని చెప్పక ముందే ప్రశాంత్ అందుకుని "చార్... చార్... ఏమో చార్..." అన్నాడు.

పావని పోటీపడి వాడిని నెట్టుకుంటూ ముందుకు వచ్చి చేతులు తిప్పుకుంటూ "చార్... నేను చెప్పుత చార్... అదీ... అదీ... బార్గవి రాదట చార్..." అన్నది.

నాకు బాధగా అనిపించింది.

'రోజు కొక్కరు పోతున్నారు. ఇలా అయితే తరగతి సాగేదెలా...?' అన్న భయం మొదలైంది. అప్పటికి భార్గవి విషయంలో నేను నిబంధనలు అతిక్రమించాను కూడా.

అయిదేండ్లు నిండకుండా మనం అడ్మిషన్ చేసుకోరాదన్నాడు పెద్దసారు.

"అయిదేండ్లే నిండాలె... అంగన్‌వాడి నుంచే రావాలంటే ఒక్కలు కూడా మిగలరు సార్. ఇప్పటి పేరెంట్స్‌కి పుట్టంగనే డాక్టరో ఇంజనీరో కావాలన్నంత ఆరాటం. మూడేండ్లకే ప్రైవేట్ బడికి పంపుతున్నారు" అంటూ పెద్దసారును ఒప్పించి భార్గవిని తీసుకున్నాను.

ఆమెకు బలపం కూడా పట్టరాలేదు. భయం భయంగా ఉండేది. ఆకలంటూ ఏడ్చేది. మూత్రం పోసుకునేది. నిద్రపోయేది. ఆమె బాధను చూడలేక ఒకనాడు పగటి పూట ఇంటికి వదలి పెట్టాను. అటు ఇల్లు చేరిందో లేదో ఇటు గొరగొర గుంజుకొచ్చింది వాళ్లమ్మ. 'చిన్న పిల్ల కదా!' అంటూ నేను ఏదో సర్ది చెప్పబోయాను.

"మేము పొద్దున పోతే పొద్దుగూకి వత్తము... ఇట్ల ఎండుగులాల్లకు ఇడిసిపెడితె ఎట్ల... రమ్మంటరా వద్దంటరా...?" అంటూ వార్నింగ్ ఇచ్చిపోయింది.

నాకు నిజమే అనిపించింది. ఆ రోజు నుంచి భార్గవితో చనువు పెంచుకున్నాను. ఆడాను, ఆడించాను. నవ్వాను, నవ్వించాను. మొత్తం మీద బడి అంటే భయం పోగొట్టాను. నేను కనిపిస్తే పరుగెత్తుకుంటూ వచ్చేది.

ఎన్నో ముచ్చట్లు చెప్పేది. తొవ్వలో కనిపిస్తే చాలు. 'గుడ్ మానింగ్ చార్... గుడ్ మానింగ్ చార్...' అంటూ మాట్లాడేదాక పిలిచేది.

'బడి గంట విని పిల్లలు బిలబిల పరుగెత్తుకుని రావాలి. కాని గిలగిల కొట్టుకోకూడదన్న' గిజూభాయి మాటల్ని నిజం చేసాను. బడిని స్వేచ్ఛగా ఆడుకునే ఇల్లును చేసాను. భార్గవి వాళ్లమ్మ మెచ్చుకుంట దనుకున్నాను. ఇదే విషయం పెద్దసారుతో అన్నాను.

ఆయన నవ్వుతూ "మెచ్చుకొనుడు కాదు సార్... తిడుతుందట! ఈ గవుర్నమెంటు బడిల పిల్లలకు గింత భయమే చెప్పరు. సారును జూత్తె పిల్లలు గజ్జుమనాలె. మా భార్గవి అయితే సారు జుట్టు పట్టుకుని ఎగురుతదట అని అన్నదట" అన్నాడు.

Scanned By Scanner Go

6:17 PM | 0.1KB/s 45%
Gundelo Vana_...

నేను నొచ్చుకున్నాను. ఒకనాడు ఆమె బడికి వస్తె పిల్లలు ఎలా వుంటారు... వారిని ఎందుకు భయపెట్టకూడదు... దేన్ని చదువంటారు... అన్న అంశాలను చెప్పడానికి ప్రయత్నించాను.

ఆమె వినలేదు. "ఇంట్ల అల్లరి చేస్తది సార్... చెప్పితే అసలే వినది. జరంత భయం చెప్పుండ్రి. సదువు గూడా వత్తలేదు. ఇంటికి వచ్చినంక ఒక్కటే ఆదుడు రాయనే రాయది" అన్నది.

నాకు ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో అర్థం కాలేదు. "అక్షరాలు రావడమో, బట్టీ పట్టడమో చదువు కాదమ్మా... ఇక్కడికి వచ్చాక ఆమె భయం లేకుండా స్వేచ్ఛగా మాట్లాడుతుంది, అభిప్రాయాలు పంచుకుంటుంది. ప్రశ్నలు అడుగుతుంది. అదీ చదువే. అయినా ఆమె వయసెంతని..." అన్నాను నవ్వుతూ.

ఆమె నన్ను పిచ్చివాడిని చూసినట్టు చూసి వెళ్లిపోయింది.

పావని పిలవడంతో ఆలోచనల్లోంచి తేరుకున్నాను. పిల్లలిద్దరు పోటీపడి ఓనమాలు రాసి చూపించారు. అటెండెన్స్ రిజిష్టర్ పక్కన పెట్టి రాసిన వాటిని చదివించాను. వాళ్ల గొంతెత్తి 'అ.. ఆ.. ఇ.. ఈ..' అని చదువుతుంటే ఎవరైనా వింటారేమోనని భయమైంది. ఎందుకైనా మంచిదని పిల్లలను గొంతు తగ్గించి చదువమన్నాను. అందుకు కారణం వారం రోజుల కింద జరిగిన ఒక సంఘటనే. అదింకా నన్ను బాధ పెడుతూనే వుంది.

పల్లవి అనే అమ్మాయి చాలా చురుకైనపిల్ల. వచ్చిన వారంలోనే తెలుగు అచ్చులు నేర్చుకుంది. ఇంట్లో వాళ్లమ్మకు, నాన్నకు రాసి చూపించమన్నాను.

తెల్లారి వాళ్లమ్మ వచ్చింది. నన్ను మెచ్చుకుంటుందనుకున్నాను. కాని, తిట్టి పోసింది. ఓనమాలు రాసిన పలుకను నా మీదికి విసిరికొడుతూ "తెలుగు కాదు... ఇంగ్లీష్... ఇంగ్లీష్ చెప్పు... ఎందుకు పనికిరాని తెలుగెందుకు" అన్నది కోపంగా.

నాకు కోపం రాలేదు. ఆమెను చూస్తుంటే జాలి కలిగింది. ఇంగ్లీష్ మీడియం పట్ల వున్న మోజును చూస్తే మాత్రం భయమేసింది. సముదాయిస్తున్నట్టుగా "అమ్మా... ఇది తెలుగు మీడియం బడి. అయినా, మేము తెలుగు, ఇంగ్లీష్ రెండూ నేర్పిస్తం. అసలు నన్నడిగితే అయిదవ తరగతి వరకు పిల్లలు తెలుగులోనే చదవాలె. ఇంగ్లీష్‌లో చదివినంత మాత్రాన గొప్పవారు కారు" అంటూ తెలుగు గురించి చెప్పాను.

ఆమె వినలేదు. మరునాటి నుండి పల్లవి మా బడికి రావడం మానేసింది. అప్పటి నుండి ఎందుకైనా మంచిదని తెలుగును రహస్యంగా బోధిస్తున్నాను. ఎవరైనా చదవమంటే 'ఏ బి సి డి'లే చదవాలని, రాయమంటే అవే రాయాలని పిల్లలకు

కూడా ఎన్నో జాగ్రత్తలు చెప్పాను. ఇంటికి వెళ్ళేప్పుడు వాళ్ల పలకల మీద తెలుగు అక్షరాలు లేకుండా జాగ్రత్త పడుతున్నాను.

Scanned By Scanner Go

6:17 PM | 0.3KB/s 45%
Gundelo Vana_...

కూడా ఎన్నో జాగ్రత్తలు చెప్పాను. ఇంటికి వెళ్లేప్పుడు వాళ్ల పలకల మీద తెలుగు అక్షరాలు లేకుండా జాగ్రత్త పడుతున్నాను.

పిల్లల్ని కూర్చోమని బోర్డు మీద అక్షరాలు రాసి ఎలా దిద్దాలో చూపిస్తుండగా పెద్దసారు వచ్చాడు. పిల్లలను చూసి బాధగా "ఎలా సార్... రోజుకో వికెట్ పడిపోతోంది. భార్గవి కూడా రానట్టుంది..." అన్నాడు.

"అవును సార్... రాలేదు. ఒకసారి వాళ్లింటికి వెళ్లొస్తాను" అన్నాను.

"సరే..! కొద్దిగ సముదాయించి చెప్పండి... మాది గూడా ఇంగ్లీషే అనండి... వీళ్లకు ఇంగ్లీష్ రోగం పట్టుకుంది" అన్నాడు.

"అవద్దమెందుకు సార్... మంచి చెడ్డలు చెప్పుకుందాం... వాళ్లిష్టం. చదువంటే అక్షరాలు రాయడమే అనుకుంటున్నారు..." అంటూ భార్గవి వాళ్లింటికి వెళ్లాను.

నన్ను చూడగానే భార్గవి మొహం వికసించింది. "చారత్తండోయ్... చారత్తండోయ్..." అంటూ గెంతడం మొదలుపెట్టింది.

"చారు లేదు... పప్పులేదు... డ్రెస్ వేసుకో" గద్దించింది వాళ్లమ్మ.

"నాకిది వద్దు. చుక్కల డ్రెస్సే కావాలె..." మారాం చేస్తుంది భార్గవి.

చుక్కల డ్రెస్ మా స్కూల్ యనీఫాం. తల్లి వేస్తుంది ప్రైవెట్ స్కూల్ యునీఫాం.

తల్లి సముదాయిస్తుంది. పిల్ల వినడం లేదు. నేనేదో చెప్పబోయాను. ఆమె పట్టించుకోలేదు. కనీసం నన్ను ఇంట్లోకి రమ్మని కూడా పిలువలేదు.

అప్పుడే ప్రైవేట్ స్కూల్ వ్యాన్ వచ్చి ఇంటి ముందు ఆగింది. సూటు బూటు వేసుకున్న ఓ వ్యక్తి వ్యాన్ దిగి వచ్చాడు. అతడిని చూడగానే భార్గవి నోరు మూతపడింది. భయంతో కంపిస్తూ డ్రెస్ వేసుకుంది. తల్లి అతడిని ఇంట్లోకి పిలిచి కుర్చీ వేసింది.

అతడు సీరియస్‌గా చూస్తూ "భార్గవి. వై ఆర్యూ లేట్. టేక్ ద బ్యాగ్..." అంటూ బ్యాగ్‌ను చూపించాడు. భార్గవి మోతకోలు బరువున్న బ్యాగ్‌ను బలవంతంగా ఎత్తి భుజాన వేసుకుంది.

"టేక్ దట్ బాక్స్..." అంటూ బాక్స్‌ను చూపించాడు.

భయంగా వాటర్ బాటిల్. టిఫిన్ బాక్స్ వున్న బుట్టను అందుకుంది.

తల్లిని అక్కడే ఆగమని భార్గవి దిక్కు చూస్తూ "యు గో... ఫస్ట్..." అన్నాడు వేలితో వ్యాన్‌ను చూపిస్తూ. పనులన్నీ వేళి సైగతోనే అవుతున్నాయి.

భార్గవి నోరెత్తడం లేదు. కళ్లలో దుఃఖాన్ని దాచుకుంటూ బరువుగ వ్యాన్ వద్దకు

నడిచింది. ఆ దృశ్యాన్ని వాళ్లమ్మ అపురూపంగా చూస్తుంది. అప్పుడే తన బిడ్డకు

Scanned By Scanner Go

6:17 PM | 0.1KB/s 45%
Gundelo Vana_...

నడిచింది. ఆ దృశ్యాన్ని వాళ్లమ్మ అపురూపంగా చూస్తుంది. అప్పుడే తన బిడ్డకు మొత్తం ఇంగ్లీషంతా వచ్చేసినట్టు సంతోషంగా వుంది.నేను మాత్రం గిలగిలలాడాను.

అతడు నవ్వుతూ "నిన్న పగలు నిద్ర పోతనని ఏడ్చింది. పది నిమిషాలు డార్క్ రూంలో ఏసిన... గంతే! పొద్దంత కుక్కిన పేనులెక్క కూసుంది. ఇంట్ల ఎప్పుడు అల్లరి చేసినా డార్క్ రూం పేరు చెప్పండి చాలు" అన్నాడు గర్వంగా.

తల్లి కూడా నవ్వుతూ "నిన్న రాత్రిదాకా రాసుకుంది సార్. పొద్దున లెవ్వంగనే మల్లా రాసుకుంది. లొల్లిలేదు. బొబ్బలేదు. రెండు రోజులల్లనే ఎంతో బుద్ధికచ్చింది" అంటూ నా దిక్కు చూసింది. నాకు కోపం రాలేదు. ఆమె అమాయకత్వానికి జాలి కలిగింది. భార్గవిని చూస్తే మాత్రం ఏడుపొచ్చింది.

కిక్కిరిసిన వ్యాన్‌లో ఎక్కలేక ఎక్కి ఒత్తుకుని కూర్చుంది భార్గవి.

"ఈ వ్యాన్ నాలుగూర్లు తిరుగాలె. రేపటి నుంచి పొద్దున ఎనిమిదింటికే వస్తది. సాయంత్రం ఆరయితది. రాంగనే హోంవర్క్ రాయించండి. ఆడనియ్యద్దు..." అంటూ జాగ్రత్తలు చెప్పి పోయాడు.

అక్కడ జమకూడిన తల్లులు ఒకరి నొకరు గర్వంగా చూసుకుంటున్నారు. గంపలో కోడిపిల్లల్లా తొక్కిసలాడుతూ గాలి కోసం పిల్లలు తలెత్తుతుంటే తల్లులు మాత్రం చెయ్యూపుతూ టాటా చెప్పారు.

నాకు ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. ఇది ఒక్క రోజులోనో ఒక్కరిలోనో వచ్చిన మార్పు కాదనిపించింది. ఇంటి ముందు బడి వున్నా కాదని ఇంత కష్టపడి వేలకు వేలు పోసి ప్రైవేట్ బడికి పంపుతున్నారంటే ఏదో బలమైన కారణం... అంతకు మించి మా మీద విరక్తి వుండాలనిపించింది.

కారణాలను అన్వేషిస్తూ బడికి వచ్చాను. ఇంటర్వెల్ అయినట్టుంది. పిల్లలు నవ్వుతూ బయటకు వెళ్తున్నారు. పెద్దసారు నా కోసమే ఎదురు చూస్తున్నట్టున్నాడు. రాగానే "ఏమయింది సార్...?" అన్నాడు.

నేను నీరసంగా కూర్చుంటూ "కావలసినంతా అయింది సార్... ఇంత చదువుకుని... వేలకు వేలు జీతాలు తీసుకుంటూ ప్రజలకు పిడికెడు నమ్మకాన్ని ఇవ్వలేక పోతున్నందుకు సిగ్గుగా వుంది. మనల్ని ఈ ప్రజలు నిలదీసే కాలం దగ్గరలోనే ఉంది సార్..." అన్నాను.

పెద్దసార్ తేలికగా నవ్వాడు. "మనం చెప్పమంటున్నమా సార్. అన్నం పెడుతున్నం. బట్టలు ఇస్తున్నం. పుస్తకాలు ఇస్తున్నం. రాకుంటే మనమేం చేస్తం. ఎప్పుడో వాళ్లే నిజం తెలుసుకుంటారు" అన్నాడు.

ఇక్కడే కూర్చున్న సలీం సార్ అందుకుని "ఈ జనాలకు మంచేదో చెడ్డేదో తెలువది... మనం చెప్పితే వినరు సార్. పిల్ల...

Scanned By Scanner Go

6:17 PM | 0.0KB/s 45%
Gundelo Vana_...

ఇక్కడే కూర్చున్న సలీం సార్ అందుకుని "ఈ జనాలకు మంచేదో చెడ్డేదో తెలువది... మనం చెప్పితే వినరు సార్. పిల్లలెప్పుడూ ఓ మూలకు వొదిగి చదువుతనే వుండాలె. అభిప్రాయాలు చెప్పకూడదు. ప్రశ్నించకూడదు. పొద్దున పోతే పొద్దుగూకే దాకా కంటికి కనిపించకూడదు. మరి పిల్లలు ఎలా వికాసం చెందుతారు. బయట రాజ్యం గట్లనే వుంది. ఇంట్ల పెద్దలు గట్లనే వున్నరు" అన్నాడు.

"గవర్నమెంట్ సార్... గవర్నమెంటు. బాధ్యతల నుంచి తప్పుకోవడానికి తప్పును మన మీదికి తోసి తప్పుడు ప్రచారం చేస్తుంది. కనీస వసతులు కూడా చూడకుండా ప్రైవేట్ బడులకు అనుమతులిస్తుంది. మనకు చూడు. ట్రైనింగులు... డిపెప్‌లు... అపెప్‌లు.... బేస్‌లైన్‌లు... గ్రేడింగులు. వాళ్లకు ఇవేవి లెవ్వు. మనం మార్కులు ఇస్తే తప్పు. వాళ్లు ఇస్తే తప్పులేదు..." పక్కనే వున్న చారి సార్ ఉద్వేగంగా అన్నాడు.

అప్పుడే అడుగుపెట్టింది శైలజ మేడం. ఆమె అంటే అందరికీ భయం. ఎందుకైనా మంచిదని ఆమె రాగానే మాటలు ఆపేస్తారు. ఇప్పుడు అలాగే జరిగింది. కాని, చారి సార్ మాటలు విన్నట్టుంది.

నవ్వుతూ "చారి సార్... మీ పిల్లలు ఎక్కడ చదువుతున్నారు...?" అడిగింది సూటిగా.

చారి సార్ జవాబు కోసం తడుముకున్నాడు.

శైలజ కుర్చీ జరుపుకుని కూర్చుంటూ "ప్రభుత్వం చేసింది తప్పుసరే. మనమేం చేస్తున్నం? అదే చదువుకు పంపడంలేదా! మన చదువుల మీద మనకే నమ్మకం లేదు. బువ్వకో బుక్కులతో ఆశపడి ప్రజలెలా నమ్ముతారు. మనను నిలదీసి అడగకుండా వాళ్ల చావేదో వాళ్లు చస్తున్నారు. అందుకు సంతోషించాలి" అంది.

చేదుగా వున్న నిజం చెప్పినందుకు ఆమెను చూపులతోనే అభినందిస్తూ "నిజం మేడమ్. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కొన్నాళ్లకు ప్రభుత్వ బడులే లేకుండా పోతాయి. అప్పుడు ప్రైవేట్ విద్య కొండెక్కి కూర్చుంటుంది. ఉన్న వాళ్లెలాగో చదివించుకుంటారు. మరి ఈ పేదల పరిస్థితి ఎట్ల..?" అన్నాను.

నిజమే అన్నట్టు అందరూ ఆలోచనల్లో పడ్డారు. శైలజ మాత్రం నన్ను చూసి సీరియస్‌గా "మీ భయం పేద ప్రజలకు చదువుపోతుందనా... లేక మీ ఉద్యోగం పోతుందనా..." అన్నది.

నా గుండెలో కలుక్కుమంది. వినకూడనిది విన్నట్టు నా మొఖం జేవురించింది. ఆమె వైపు నొచ్చుకుంటున్నట్టు చూసాను. వెంటనే ఆమె మాటమార్చింది. నావైపు నవ్వుతూ చూస్తూ "బడులు మూసిన ప్రభుత్వమే వారికి దారి చూపిస్తది సార్...

Scanned By Scanner Go

మనకిచ్చె జీతాలనే వాళ్లకు పంచి ఎక్కడైనా చదువు కొమ్మంటుంది. అది కాదు మనం

6:18 PM | 0.1KB/s 45%

Gundelo Vana_...

మనకిచ్చే జీతాలనే వాళ్లకు పంచి ఎక్కడైనా చదువు కొమ్మంటుంది. అది కాదు మనం ఆలోచించాల్సింది. ప్రశ్నలు చంపబడిన ప్రైవేటు బడుల్లో వికాసం ఎలా జరుగుతుంది... నిజమైన చదువు ఏదన్నది ప్రజలు ఎలా గుర్తిస్తారు..." అని అన్నది.

అప్పుడే బెల్ మోగింది. పిల్లలు తరగతి గదుల్లోకి చేరుకున్నారు. నేను క్లాస్‌లోకి వెళ్తుంటే నా వెనకాలే వచ్చిన శైలజ బాధగా "ఒక్కసారి ఆలోచించండి సార్. మన టీచర్లలో కూడా ఎంత మంది నిజాయితీగా పని చేస్తున్నరు చెప్పండి... అడ్డమైన ప్రైవేట్ దందాలన్ని మనకేనాయె. ప్రజలు మనల్ని ఎలా నమ్ముతరు?" అన్నది.

ఆమె మాటలను ఖండిస్తూ "అది తప్పు మేడం. వ్యవస్థలో లోపాలుంటే సరిచెయ్యాలి కాని అదే అదనుగా తప్పించుకోకూడదు గదా! మనది సంక్షేమ రాజ్యం. ప్రజల మేలు చూడాలి కాని... వాళ్ల జీవితాలతో ఆడుకోకూడదు కదా. అయినా అయిదు తరగతులకు ఇద్దరు సార్లనిస్తే చదువు ఎట్లత్తది మీరే చెప్పండి. చదువు చెప్పాలంటే ఏది లేకున్నా తరగతికి ఒక టీచర్ వుండాలె కదా... ఎక్కడున్నారు మరి" అన్నాను. ఏమనుకుందో మౌనంగా వెళ్లిపోయింది శైలజ.

అడాప్షన్ పద్ధతి కాబట్టి నేను మళ్లీ మొదటి తరగతికే వెళ్లాను. ఇద్దరు పిల్లలు నా కోసమే ఎదురుచూస్తూ కూర్చున్నారు. వెళ్లగానే ఒకటి రెండ్లు రాసి చూపించాను. నేను రాయడంలో మెళకువలు నేర్చాను. గుండ్రటి చేతిరాతకు పునాదులు ఎలా వెయ్యాలో నాకు బాగా తెలుసు. పలకలు పక్కన పెట్టించి ఇద్దరిని గ్రౌండ్‌లోకి తీసుకొని పోయాను. మట్టిలో బొమ్మలు గీయమన్నాను.

పిల్లలు ఉత్సాహంగా గీస్తున్నారు. అమ్మబొమ్మ గీయిమన్నప్పుడు బొట్టు, గాజులు పెడుతున్నారు. నాన్న బొమ్మ గీయిమన్నప్పుడు మీసాలు పెడుతున్నారు. ఈ వయసులో అది గొప్ప పరిశీలన.

నేను ఈ పనిని ఎక్కువ చేయలేక పోయాను. బడి ముందు నుంచి వెళ్తున్నవారు నేను పాఠం చెప్పకుండా పిల్లలను గాలికి వదిలేసి తీరిగ్గా కూర్చున్నాననుకుంటున్నారు. ఒకరిద్దరు మొఖం ముందే "అయ్యో... ఇద్దరే మిగిలిండ్రా... వీళ్లకైనా సరిగ్గ చెప్పండి... గిట్ల ఆడియ్యకుండ్రి" అన్నారు.

నాకు గుండెలో సూదులు గుచ్చినట్లయింది. రూసోను, ఫ్రాయిడ్‌ను తెలుసుకున్నాను. ప్లేటోను విశ్లేషించాను. మూర్తిమత్వాన్ని, మూల్యాంకనాన్ని నేర్చుకున్నాను. అయినా, జనం నేను చెప్పే చదువును నమ్మడం లేదు. వాళ్లు నమ్మడంలేదా లేక నేనే వాళ్లకు నమ్మకం కలిగిండం లేదా అన్న ప్రశ్న మొదలయింది.

వెంటనే తరగతి గదిలోకి వెళ్లాను. పిల్లలు బొమ్మలనే గీస్తామని అల్లరి చేసారు.

వద్దని నచ్చజెప్పుతూ ఒకటి గురించి చెప్పాను. ఆ కాన్సెప్ట్ అర్థం చేయించి ఒక వేలును చూపిస్తూ "ఎంత?" అని అడిగాను. పిల్లలు చెప్పారు. నేను ఒకటి అని చెప్పబోయాను. ఆ పదం గొంతు దాకా వచ్చింది.

Scanned By Scanner Go

6:18 PM | 0.2KB/s 45%
Gundelo Vana_...

వద్దని నచ్చజెప్తుతూ ఒకటి గురించి చెప్పాను. ఆ కాన్సెప్ట్ అర్థం చేయించి ఒక వేలును చూపిస్తూ "ఎంత?" అని అడిగాను. పిల్లలు చెప్పలేదు. నేను ఒకటి అని చెప్పబోయాను. ఆ పదం గొంతు దాకా వచ్చింది.

సరిగ్గా అప్పుడే పావని వాళ్లమ్మ వచ్చింది. ఆమెను చూసి ఉలిక్కిపడ్డాను. ఒకటి అన్న పదాన్ని గొంతులోనే ఆపుకొని "ఒన్... ఒన్..." అని వత్తి పలికి, ఏమిటన్నట్టు భయంగా భయంగా ఆమె వైపు చూసాను.

ఆమె ఓ పుస్తకాల కట్టను నా ముందుంచింది. వాటిని పరిశీలనగా చూసాను. ఒకటవ తరగతి హెూలిఫెయిత్ సిరీస్, నోట్స్, హ్యాండ్ రైటింగ్, డ్రాయింగ్, ఇంకేవో మొత్తం కలిపి పన్నెండు బుక్స్ ఉన్నాయి. 'ఇవెందుకన్నట్టు?' చూసాను.

"పావని కోసం సార్... వాళ్లతోనే వ్యానుకు పంపుదుంటిగని ఇంట్ల పరిస్థితి బాగా లేదు. ఈ బుక్కులకే నాలుగు రోజుల కైకిలి పోయిన' అన్నది.

నాకు ఒక్కసారిగా తల దిమ్మెక్కింది.

ఆమె వైపు పరిశీలనగా చూసాను. తన కూతురు ఎక్కడ వెనకబడి పోతుందోన్న ఆతృతతో వుంది. పిల్లలిద్దరు మా వైపు ఆసక్తిగా చూస్తున్నారు. పావని వాళ్లమ్మ ఓ వ్యక్తిలా కాక ప్రజలందరి తరఫున వచ్చి వారి కోరికను వినిపిస్తున్న దూతలా అనిపించింది.

నావద్ద అకాడమిక్ పుస్తకాలున్నాయి. వాటిని చూపిస్తూ "ఇవి అవసరం లేదమ్మా. ఇదిగో... మా వద్ద వున్నాయి కదా ఇవి చాలు. ప్రత్యేకంగా వీరి కోసమే రాసినవి. ఇంటి పని కూడా ఇస్తా..." అన్నాను.

ఆమె వినలేదు. ఈ పుస్తకాలే చెప్పాలని పట్టుబట్టింది.

ఆమెతో వాదం పెట్టుకోలేక "సరేనమ్మా! నువు పెద్దసారును కలువుపో!" అని పంపించాను. ఆమె ఏం అడిగిందో, సార్ ఏం చెప్పాడో కాని నాకు మళ్లీ కనిపించలేదు.

లంచ్‌లో ఇదే విషయం మీద చర్చ జరిగింది. పిల్లలందరినీ లెక్కపెట్టుకుని వచ్చిన సలీం సారు దిగులుగా కూర్చుంటూ "మనం అవరోహణ క్రమంలో ఉన్నాం. ఎప్పుడో పూర్ణాంకానికి చేరుకుంటాం" అన్నాడు లెక్కల భాషలో.

ఒకరు ఒకరితో చెప్పుకోవడం లేదు కాని భూకంపాన్ని పసిగట్టిన పక్షుల్లా అందరు కలవరంగానే ఉన్నారు.

క్యారియర్‌ను విప్పుతూ చారి సార్ "ఇదేం పాపం సార్... చిన్న పిల్లలు... ఎనిమిదీటికి పోతే ఆరీటికి వచ్చుడట... రాంగనే బండెడు హెూంవర్క్... పిల్లలెంత నలిగిపోతరొ తెలుసా... ఇది సదువు చెప్పుడా సంపుడా... వీళ్లు రేపు మరయంత్రాలు కావచ్చు. కాని మనుషులు మాత్రం కారు" అన్నాడు బాధగా.

నేను మౌనంగా కూర్చున్నాను. పిల్లల చేతులు కడిగించి అప్పుడే వచ్చింది శైలజ. చారి సార్ మాటలు వింట...

కోరుకుంటున్నారు గద సార్... రాత్రికి రాత్రే పిల్లలు గొప్పవాళ్ళై పోవాలనంత

Scanned By Scanner Go

6:18 PM | 0.0KB/s 45%

Gundelo Vana_...

నేను మౌనంగా కూర్చున్నాను. పిల్లల చేతులు కడిగించి అప్పుడే వచ్చింది శైలజ. చారి సార్ మాటలు వింటూనే నెమ్మదిగా "పేరెంట్స్ కూడా అదే కోరుకుంటున్నారు గద సార్... రాత్రికి రాత్రే పిల్లలు గొప్పవాళ్ళై పోవాలన్నంత ఆరాటం వాళ్లకి. ఇప్పుడు ఒక్కటే సార్... సమాజం ఇదే చదువు అన్నదాన్ని మనం అందించడం లేదు. మనం ఇదే చదువు అన్న దాన్ని సమాజం అందుకోవడం లేదు. ఇప్పుడు మనమైనా మారాలి లేదా వాళ్ల ఆలోచననైనా మార్చాలి. నాణ్యమైన విద్యలేకుండా ఏ సమాజాన్ని నిర్మిస్తాం...?" అన్నది.

ఎవరి మీద విరుచుకు పడనందుకు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్న. ఆమె చెప్పింది నిజమే అనిపించింది.

తక్షణ కర్తవ్యం ఒక్కటే! ఆ వికృతి విద్య మనమైనా అమలుచెయ్యాలి. లేదంటే అది ప్రమాదమన్న విషయమైనా చెప్పాలె. అయినా చెప్పితే ఎవరు వింటారు... మనకే చేతగాదనుకుంటారు అనుకున్నాను.

పిల్లలకు అన్నం పెట్టించి పెద్దసారు వచ్చాడు. ఆయన ముఖంలో ఏదో తృప్తి. వస్తూనే గర్వంగా "ప్రజలు చెప్పితే వింటారు సార్... పావని వాళ్లమ్మకు ఏది చదువో వివరంగా చెప్పాను. ఆమె ఈ జన్మలో ప్రైవేటుకు పంపించదు. ఆమె పోతూ పోతూ ఎంత మంచి ఉదాహరణ చెప్పిందనుకున్నారు...! పువ్వు దానికదే విచ్చుకుంటేనే వాసన ఉంటదట. బలవంతంగా రెక్కలు విప్పితే వాడిపోతదట. ఇప్పుడు పావనిని మన బడికి తోలుతున్నందుకు గర్వపడుతుందట" అన్నాడు.

నాకు కొండంత ఊరట కలిగింది. తినడం ఆపి "నిజమే సార్... పిల్లవాడు ఆడాలె... పాడాలె... ఎగరాలె... అన్వేషించాలె... తర్కించాలి. తరగతి గదంటే విజ్ఞానపు ఆకాశమే కదా. విహరించడానికి పూర్తి స్వేచ్ఛ నివ్వాలె. నేను మన బడే మంచిదనడం లేదు... కాని గుడ్డిగా నమ్మి పిల్లలను బలి చేయవద్దంటున్నాను. అయినా చదువంటే ఎరువు కాదు గదా...! చల్లిన మరునాడే పచ్చబడడానికి..." అంటూ ఏవో సిద్ధాంతాలు చెప్పాను. విద్య గురించి ప్రముఖులు చెప్పిన నిర్వచనాలు చెప్పాను.

" సార్... మస్తు కుషీ మీదున్నట్టున్నడు." నన్ను గమనించి నవ్వింది శైలజ.

నేను నవ్వలేదు. 'ఇది సంధికాలం. మంచి చెడ్డలు వివరించి చెప్పాల్సిందే. నాణ్యమైన చదువు ఎక్కడ దొరికినా సరే చదువుకోవచ్చు. కాని, చదువు పేరిట పసిమొగ్గలను నలిపేస్తే ఎవరికి మంచిది కాదు. కల్తీలతో నిండిన సమాజంలో చదువుల్లో కూడా కల్తీ నిండింది. నిజమైన దాన్ని ఏరుకోవలసిందే...' అనుకున్నాను. నా సంతోషం ఒక్కరోజు కూడా నిలువలేదు.

మరునాడు పావని వాళ్లమ్మ గు...
చెయ్యాపుతూ కనిపించింది. తరగతిలోకి వెళ్తే ప్రశాంత్ ఒక్కడే కనిపించాడు. వాడు

Scanned By Scanner Go

6:18 PM | 0.0KB/s 45%
Gundelo Vana_...

మరునాడు పావని వాళ్లమ్మ గుంపులో గర్వంగా నిలబడి కిక్కిరిసిన వ్యాన్‌వైపు చెయ్యూపుతూ కనిపించింది. తరగతిలోకి వెళ్తే ప్రశాంత్ ఒక్కడే కనిపించాడు. వాడు నాకు ఎదురచ్చి నవ్వుతూ "చార్... చార్... మా మమ్మీ రేపు నన్ను చిచిల్లకు తోలిత్తదట చార్..." అన్నాడు.

నా కళ్ల నిండా నీళ్లు. కారణాలు ఏవైనాగాని... గొప్ప సమాజాన్ని నిర్మించాల్సిన తరగతి గది వెలవెలబోతుంది.

– 'బతుకమ్మ' ఆదివారం,
10 ఆగష్టు 2014

Scanned By Scanner Go